ఈవారం
బహుమతి పొందిన కథ

# ఎందుకా నవ్వు?



పల్లెటూరి చదువు ముగించి, పట్నం చదువుకో సమని నేను మొట్టమొదటిసారిగా మిత్రుని రూం లో దిగాము. ఆరోజు ఉదయాన్నే లేచి స్నానాలూ అవీ పూర్తిచేశాను. మిత్రుడు ఇంకా స్నానాల గది నుండి రాలేదు... ఇంతలో నేను నా ముస్తాబు కార్యక్రమాన్ని ముగించుకోవాలని గబగబా ముఖ ం కడుక్కుని... ప్రక్కనే అరలో వున్న ఆకుపచ్చ ని ప్లాస్టిక్ డబ్బీ తీసి, అందులో వున్న 'స్నో' ను కొంచెం తీసి ముఖానికి రాసుకున్నాను.

అయితే —

''స్నో రాస్తే ముఖమింత జిడ్డుగా తయారైందే మిటా'' అని విస్తుపోయి — అద్దంలోని నా ముఖం వైపూ, చేతిలోని డబ్బీ వైపూ చూస్తుండగా ... అప్పుడే స్నానంచేసి వచ్చిన మిత్రుడు నావాలకాన్ని చూసి ఒకటే నవ్వు...

అప్పుడుగానీ నాకు తెలీలేదు — నేను రాసుకు న్నది 'స్నో' కాదనీ, అది తలలోని మన్నుదును వొదిలించుకోవడానికి వాడే ఒక రకమైన నూనె అనీ, దానిని 'బ్రిల్‌క్రీమ్' అంటారనీ...!

ఒకరోజు నాకు చిన్న దెబ్బొకటి తగిలినప్పుడు
మిత్రుడు తన దగ్గరున్న హోమియో ఆయింట్మెంటు

# కనక వర్షం

అనగనగా ఒక రాజుగారు నిధుల కొరత సమస్య ను నివారించే సదుద్దేశంతో మంత్రి మండలి సమావేశాన్నేర్పాటు చేశారు. మంత్రులందరు చేతులు జోడించి, చేతులు కట్టుకుని అవనత శిరస్కులై విచ్చేశారు.

''ఏమీ మాటాడరు కారణం బెయ్యది'' అ న్నారు సాలోచనగా రాజర్షి.


మాటాడగలిగే వారందరూ ఎప్పటికప్పుడే ఉద్వాసన చెయ్యబడగా మూగవాళ్లే మిగిలారు. అతిసాహసవంతుడొకరు లేచి ''తమకంటె జ్ఞాను లెవరు మహారాజా తమ ఆజ్ఞ శిరసావహించుటకే మేము బద్ధ కంకణులము'' అన్నాడు. వీడిపై ఒక కన్నువేసి ఉంచాలనుకుంటూ శెబ్బాష్ అన్నారే గాని రాజుగారికి సమస్యకి సమాధానం దొరకలేద ని కించిత్తు దిగులుగానే ఉంది.

''ఆర్థిక శాస్త్రవేత్తకు కబురంపండి'' అని గర్జి

వేర్చు.సభ ముగిసింది.

అతగాడు వచ్చి ప్రభుత్వ ఖర్చు తగ్గించడ మూ, ముప్పూటలా తినే ధనికుల ఆదాయంలో

మూడోవంతు అదనపు పన్నులూ అంటూ ఏవే వో చెప్పబోయాడు. ''చాల్చాలు ఇదా నీ అర్థశాస్త్ర



వారం వారం ఈ కొత్త రచయితల శీర్షికలో ఓ ఉత్తమ కథకు రూ.116లు బహుమతిగా అందచేస్తాం.

## వింత వింత అనుభవాలు ఎదురవుతే మరి మిత్రుల సమక్షంలో ఇక నవ్వులపాలే!!!



బెంకిలూరి చిన్నోడు

'వెలకేలెండ్యులా'ని తీసి నా దెబ్బపైన పూసాడు. ఆ మందు ప్రభావమో, లేక చేతివాసి, అంటారే... అదో — నేను చెప్పలేను గానీ, దెబ్బ చాలా తొందరగానే నయమైంది!

అంచేత, అవసరకాలంలో మరోసారెప్పుడైనా ఉపయోగించుకోవడానికని లేదా ఇంకెవరికైనా అవసర మొచ్చినప్పుడు సలహాగా పనికొస్తుందని — దాని పేరును ఓ చీటీ మీద రాసి వుంచుకున్నాను.


ఇంకొన్నాళ్లకి మిత్రునికే దెబ్బ తగిలి రక్తం కారుతూండడం చూసిన నేను — నా చీటీలో ఏమి రాశానో అన్నది ఆలోచించకుండా వెంటనే,

"నీ దగ్గర బ్రిల్‌క్రీమ్ వుంది గదా — అది రాసెయ్... ఇట్టే తగ్గిపోతుంది" అని అన్నాను.

ఈసారి కూడా మిత్రుడు ఒకటే నవ్వు!

మిత్రులు భోజనాలకని మెస్‌లోకి వెళ్తూ చిన్న చిన్న భరిణెల్తో పచ్చళ్లూ అవీ తీసుకెళ్తూండడం చూసి, నేను కూడా ఇలా ఎందుకు తీసుకెళ్లకూడదూ? అనుకున్నాను. నా దగ్గరా, ఇంటి నుండి తీసుకొచ్చిన పచ్చడైతే వుంది గానీ వీళ్లకి మల్లే భరిణె మాత్రం లేకపోయింది. సీసాతో అలాగే తీసుకెళ్తే — అది మళ్లీ తిరిగి రాదని నాకు తెలుసు.

నాకు వెంటనే అయిడియా ఒకటి తట్టింది. ఆ మూల అందంగా బుజ్జిగా కూర్చుని వున్న ఖాళీ బ్రిల్‌క్రీమ్ డబ్బీనొకటి తీసి, లోపల శుభ్రం చేసి — దాంట్లో ఇంత పచ్చడి వేసుకుని, 'నా దగ్గర కూడా పచ్చడుందాహో'' అన్నట్టు గొప్పను ఫీలౌతూ... చేతులూపుకుంటూ మెస్‌కు బయల్దేరాను. లోనికి వెళ్లి, నా భోజనం బల్ల మీద ఎంతో హుందాగా నా పచ్చడి డబ్బీని పెట్టుకుని కూర్చున్నానా — అకస్మాత్తుగా ముందరి బల్లల వాళ్ల గుసగుసలుగా ఒకటే నవ్వులు! అదీనూ నన్ను చూసే...! లుంగీ అదీ సర్దుకు చూసుకున్నాను... ఎక్కడా ఏ లోపమూ లేదు — మరెందుకలా నన్ను చూసి నవ్వుతున్నారో నాకర్థమైతేగా?



ం'' అనేశారు రాజుగారు.

"అయితే మరి ఛైర్మన్ గారిని పంపమంటా రా ప్రభూ'' అన్నాడతను. విఖార్పయిన మాటన్నం

దుకు బహూకరించి పంపేరు రాజుగారు.

ఛైర్మన్‌గారు "మామా ఏమిటి సంగతి?'' అన్నారు. క్షణంలో సంగతి పట్టేశారు.

ఈసారి డబ్బు వైటుగా కావాల. మనం అడక్కూడదు. వాళ్లివ్వాల అద్గది సంగతి.

"అదెంత పని మామా'' అని ఉపాయం చెప్పేరు అల్లుడుగారు. అల్లుళ్లతో కావాల్సిన పనులు మంత్రులతో ఏమవుతాయి?

పడుపువృత్తిలో ఉన్న ఆడపడుచులకు "తెలుగు రక్షిత వ్యభిచార గృహం'' పేరుతో లైసెన్సులివ్వదలచినట్టు ఒక దినపత్రిక చిన్న వార్త వెలువరించింది. అదనపు నిధులకై ఈ స్వల్పకాలిక చర్య తీసుకోవల్సినట్లు ఒక అర్థశాస్త్ర అధికారి భోగట్టా అనెను. పి.ఐ.టి.ఎ. అమ లును కేవలం మూడు నెలలు సస్పెండ్ చేయదలచినట్లు అభిజ్ఞ వర్గాల అంచనా.

ఈ వార్తతో దేశం అట్టుడికినట్టుడికి పోయింది. మొదట మేల్కొన్న వారు రక్షణ శాఖ వారు. ప్రజల మంచి కోసం వారు ఉదారంగా విరాళాలిస్తామని ప్రకటించారు. ఒక వారం మామూళ్ళు విరాళంగా బహూకరించారు.

ఆ వెంటనే ప్రజలంతా వారిని ఫాలో అయి భూరి విరాళాలు ప్రకటించేరు. ప్రజలంతా ఒక్క తాటిపై నడిచేరు. "నీతి"ని నిలబెట్టడం ఏ ఒక్కరి వల్లనో అవుతుందా? లాడ్జీల యజమానులేమి, ఎన్‌ఫోర్సుమెంట్ వారేమి, జైళ్ల అధికారులేమి, రౌడీల కొమ్ముకాసే ఛోటా నాయకులేమి, కంపెనీ నిర్వాహకులేమి, ఎవరికి వారు యథాశక్తిగా ఒక వారం ఆదాయం పంపించారు. గండం గడిచింది. కనక వర్షం కురిసింది. దినపత్రికలో వార్త నిరాధారమని మర్నాడే ప్రెస్ స్టేట్‌మెంట్ ఇచ్చారుట రాజుగారు, మనకి తెలీదుగాని.

"గలగలా గోదారి... బంగారు పంటలే పండుతాయి'' అని రేడియో మృదుమధురంగా పాడుతోంది.

"యతో జయస్తతో ధర్మః''

— చెవ్వుపిళ్ళ